## క్లుప్తంగా

### నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**కిర్లంపూడి:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్టు గురువారం ఎంపీడీఓ బడే రాజేశ్వరరావు తెలిపారు. మండలంలో 2022–2023 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులను తనిఖీ చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉపాధి సిబ్బంది హాజరు కావాలని ఆయన కోరారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తుని:** విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, విద్యుత్ లైన్లపై ఉన్న చెట్టు కొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో డీఈఈ రత్నాలరావు గురువారం తెలిపారు. పట్టణంలోని కొండవారిపేట, టైలర్స్ కాలనీ, అమ్మాజీపేట, సీతారామపురం, కంకిపాటివారి గరువు, శ్రీనివాసా సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్, రెల్లి కాలనీ, డ్రైవర్స్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ కరెంట్ ఉండదన్నారు. వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

### పంట పొలాల పరిశీలన



చామవరంలో ఎండిన వరిపైరును పరిశీలిస్తున్న అధికారులు

**తుని రూరల్:** మండలంలోని చామవరంలో నీరు అందక ఎండిపోయిన ఖరీఫ్ వరి పంటలను గురువారం బీమా అధికారులు పరిశీలించారు. పంటల బీమా జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో అధికారుల బృందం ఎండిపోయిన ఖరీఫ్ వరిపైర్లను పరిశీలించింది. చామవరంలో 5.60 ఎకరాల్లో వరిసాగు జరిగిందన్నారు. పంట కోత ప్రయోగంలో జీరో దిగుబడి నమోదవ్వడంతో ఆయా పొలాలను పరిశీలించినట్టు కో ఆర్డినేటర్ ప్రశాంత్ తెలిపారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. ఈ–క్రాప్ బుకింగ్ పూర్తయినందున బీమా వర్తించి పంట నష్టం లభిస్తుందన్నారు. ఏఎస్ఓ ఝాన్సీలక్ష్మీబాయి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి పి.జగ్గప్పారావు, రైతులు పాల్గొన్నారు.

### ఎయిడ్స్‌పై అప్రమత్తత అవసరం

**తుని:** ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉదయరేఖా మహిళా సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. స్థానిక కొండవారిపేటలో వలంటరీ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు స్వస్థత చేకూరాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

### పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**జగ్గంపేట:** మండలంలోని తాళ్లూరు ఎత్తిపోతల పథకం ఆయకట్టు పరిధిలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జగ్గంపేట జెడ్పీటీసీ సభ్యురాలు ఒమ్మి బిందుమాధవి కోరారు. ఈ మేరకు సమస్యను కాకినాడలో జరిగిన జెడ్పీ సమావేశం దృష్టికి తీసుకువెళ్లినట్లు గురువారం ఆమె విలేకర్లకు తెలిపారు. కాకినాడలో జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘాల సమావేశంలో జగ్గంపేట మండలంలోని ప్రధాన సమస్యలను ఆమె ప్రస్తావించారు. తాళ్లూరు ఎత్తిపోతల పథకానికి తక్షణమే మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని, పంటనష్టపోయిన ప్రతి రైతుకూ నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

### ఘనంగా లక్ష పత్రి పూజ



లక్షపత్రిపూజలో పాల్గొన్న దంపతులు

**ఏలేశ్వరం:** మండలంలోని లింగంపర్తిలో గురువారం లక్ష పత్రి పూజ నిర్వహించారు. గ్రామంలోని పార్వతీ సమేత భోగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు యలమంచిలి నాగసిద్ధాంతి, నందిబాబుతో పాటు మరో 17 మంది పండితులు లక్షపత్రి పూజ నిర్వహించగా సుమారు 50 మంది దంపతులు పాల్గొన్నారు. తొలుత గణపతి పూజ, స్వామివారికి రుద్రాభిషేకం, రుద్ర హోమం, లక్ష కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విరోధుల రాంబాబు, తాళ్లూరి గొల్లాజీరావు, వూర కృష్ణ, పెంటకోట చంటిబాబు, వూర శ్రీను, అవసరాల కిషోర్, పంతం పెద కాపు తదితరులు పాల్గొన్నారు.



కేటీ మల్లవరంలో మా నమ్మకం నువ్వే జగనన్న ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న నాయకులు



దానవాయిపేటలో పార్టీ జెండాను ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



రాజవరంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరించిన నాయకులు

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- పలు గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్



కృష్ణవరంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



తునిలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధారాణి తదితరులు

**కిర్లంపూడి:** సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కృష్ణవరం సచివాలయం వద్ద సర్పంచ్ గొరకపూడి వీర అనంత లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని మెయిన్ సెంటర్‌లో ఎంపీపీ తోట రవి, జెడ్పీటీసీ తోట గాంధీ, గొరకపూడి గోపినాథ్‌తో కలిసి ఎమ్మెల్యే చంటిబాబు వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గడపగడపకూ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఉంగరాల సత్యనారాయణ, సేనాపతి పద్దరాజు, అడబాల వెంకటేశ్వరరావు, పెంటపాటి తాతాజీ, గాబు వెంకటేశ్వరావు, ఎంపీడీఓ బడే రాజేశ్వరరావు, ఈఓపీఆర్డీ మార్కెండేయులు తదితరులు పాల్గొన్నారు.

**జగ్గంపేట:** పారదర్శక పాలన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు.మండలంలోని కాండ్రేగులలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగుర వేశారు. సచివాలయంలో డిజిటల్ బోర్డును ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొదిరెడ్డి చక్రరావు, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, పార్టీ కిర్లంపూడి మండలాధ్యక్షులు దోమాడ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగన్ రావాలి**

**ఏలేశ్వరం:** రాష్ట్రంలో పేదలందరికీ న్యాయం జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా పార్థసారథి అన్నారు. మండలంలోని పేరవరంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలకూ మేలు జరుగుతోందన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తొలుత సచివాలయంలో డిజిటల్ బోర్డును ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు నీరుకొండ రామకుమారి, సర్పంచ్ బేరి వరలక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు బొద్దు మంగ, పార్టీ నాయకులు నీరుకొండ సత్యనారాయణ, చిక్కాల లక్ష్మణరావు, పసల నాగేశ్వరరావు, అల్లం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కేఓ మల్లవరంలో...**

**తుని రూరల్:** మండలంలోని కేఓ మల్లవరంలో గురువారం సర్పంచ్ డొంక సత్యవతి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, జేసీఎస్ ఇన్‌చార్జ్ సకురు నాగేంద్ర నెహ్రూ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలను తెలిపే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు పోతల రమణ, తాండవ షుగర్స్ మాజీ చైర్మన్ నాగం దొరబాబు, మాజీ సర్పంచ్ ఏకా కన్నయ్య, ఏఎంసీ డైరెక్టర్ అన్నంరెడ్డి వీర్రాఘవులు, నాయకులు చిటికెల వరహాలబాబు, డొంక వెంకట బెనర్జీ, లంక కృపానందం పాల్గొన్నారు.

**జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయండి**

**తుని:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి కోరారు. స్థానిక 8వ సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుధారాణి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్న సీఎం జగన్‌ను, తుని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి దాడిశెట్టి రాజాను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి సచివాలయంలో డిజిటల్ బోర్డు, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువత అధ్యక్షుడు ఏలూరి బాలు, జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షులు రేలంగి రమణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం**

**ప్రత్తిపాడు:** పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు అన్నారు. ప్రత్తిపాడు–2 సచివాలయం వద్ద గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మెచ్చే పాలన సాగిస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. తొలుత సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని పంచాది వీరబాబు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ ఫలాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, మండల జేసీఎస్ కన్వీనర్ రామిశెట్టి చినబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ గోళ్ల జయశేఖర్, పార్టీ నాయకులు గుడాల వెంకటరత్నం, ఆకుల వీరబాబు, చెలంకూరి రాజబాబు, రామసాని సీత తదితరులు పాల్గొన్నారు.

**రౌతులపూడి:** కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను అన్నారు. మండలంలోని రాజవరంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ఏర్పాటుచేశారు. గ్రామ ప్రధాన రహదారిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాయి, సర్పంచ్ కొరుప్రోలు దేవుడు, ఎంపీటీసీ సభ్యుడు సోమరౌతు సీతారామస్వామి (నాని), సచివాలయ కన్వీనర్ పంచాడ అశోక్, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు సత్యనారాయణ పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

**తొండంగి:** రాష్ట్రంలో పేదలకు ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని వైస్ ఎంపీపీ నాగం గంగబాబు అన్నారు. మండలంలోని దానవాయిపేటలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు మేరుగు ఆనందహరి, దడాల విజయ్, అంగుళూరి సుశీల, మడదా హేమంత్, పార్టీ మండల కన్వీనర్ బద్ది నూకరాజు, సర్పంచులు మడదా తిరుమల కుమారి, అంగుళూరి సుధాకర్, గోసల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే లక్ష్యం**

**శంఖవరం:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ పర్వత రాజబాబు అన్నారు. స్థానిక సచివాలయం–3లో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పర్వత రాజబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరాల శ్రీను పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సచివాలయం వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతనీడి కుమార్, ఎంపీటీసీ అడపా వీరబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు బైరా శ్రీరామమూర్తి, నక్కా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్



లంపకలోవలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్

**ప్రత్తిపాడు/కోటనందూరు:** ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ సూచించారు. మండలంలోని లంపకలోవలో గురువారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఎమ్మెల్యే పర్వత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరి, అన్నవరం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు దోశ చిట్టిబాబు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు గంటా మహాలక్ష్మీరావు, పినిశెట్టి ప్రకాష్, లంపకలోవ సొసైటీ అధ్యక్షుడు గొంతిన సురేష్ పాల్గొన్నారు.

కోటనందూరు మండలం బిళ్లనందూరులో మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను ఎంపీపీ లగుడు శ్రీనివాసు, సర్పంచ్ బొత్స మంగ గురువారం పంపిణీ చేశారు. గ్రామంలో 70 మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

**వాసవీమాత ఆలయంలో ఎమ్మెల్యే పూజలు**

**అన్నవరం:** స్థానిక వాసవీ మాత ఆలయంలో గురువారం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ పూజలు చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆర్యవైశ్య సత్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.

# గిరిజనుల కల సాకారం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- 326 మందికి కొండపోడు పట్టాల పంపిణీ



గోవిందపురంలో గిరిజనులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**జగ్గంపేట:** కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గత 40 ఏళ్లగా గిరిజనులు కోరుతున్నారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారి కలను సాకారం చేశారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గోవిందపురంలో గురువారం రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇళ్ల అప్పారావు కాపు ఆధ్వర్యంలో గిరిజనులకు కొండపోడు పట్టాల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని 8 గ్రామాలకు చెందిన 326 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ కొండపోడు సాగు చేసుకుంటున్న అందరికీ పట్టాలు పంపిణీ చేసేందుకు కృషి చేస్తామన్నారు. కొందరికి సాంకేతిక సమస్యలతో పట్టాలు రాలేదని, ఈ నెల 30వ తేదీ లోపు మిగిలిన వారికి పట్టాలు అందజేస్తామన్నారు. గిరిజన మహిళా నేత ఇమ్మడి ముసలమ్మ మాట్లాడుతూ తమ కల నెరవేర్చిన జగన్‌మోహన్‌రెడ్డిని గుండెల్లో పెట్టి చూసుకుంటామన్నారు. గిరిజనులకు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబును స్థానిక నాయకులు, గిరిజనులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీఓ సీతారామారావు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డిబాబు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా, జగ్గంపేట తహసీల్దార్ శ్రీదేవి, గోకవరం తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు ప్రతీక వనసమారాధనలు



ఉప్పంపాలెంలో కార్తిక వనభోజనాలు చేస్తున్న అయ్యప్పభక్తులు

**ప్రత్తిపాడు రూరల్:** కార్తిక వనసమారాధనలతో మానవ సంబంధాలు మెరుగు పడతాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. వాకపల్లిలోని సర్పంచ్ రొంగల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో గురువారం నిర్వహించిన వనసమారాధనలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ జె.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి ద్విభాష్యం శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, పార్టీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు పాల్గొన్నారు.

**కార్తిక వనసమారాధన**

**కిర్లంపూడి:** కార్తిక మాసాన్ని పురస్కరించుకుని జగపతినగరంలో వేంచేసిన సాయిబాబా ఆలయం వద్ద గురువారం వనసమారాధన నిర్వహించారు. స్థానిక, పరిసర ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

**యర్రవరంలో అన్నదానం**

**ఏలేశ్వరం:** కార్తిక మాసాన్ని పురస్కరించుకుని యర్రవరంలో గురువారం అన్నదానం చేశారు. గ్రామంలోని షిర్డీసాయిబాబా ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదానం చేశారు. తొలుత బాబావారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బాబా పారాయణ పఠించారు.

**కార్తిక వనసమారాధనలు**

**గోకవరం:** స్థానిక సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో గురువారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. రంపయర్రంపాలెం వెళ్లే మార్గంలోని మామిడితోటలో ఉసిరిచెట్టుకు సత్తిబాబు, వల్లీదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ వనసమారాధన నిర్వహించగా స్థానిక, చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

**ఉప్పంపాలెంలో..**

**రౌతులపూడి:** మండలంలోని ఉప్పంపాలెంలో గురువారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. అయ్యప్ప మాలధారుడు దాసరి అచ్చియ్యదొర ఆధ్వర్యంలో భారీ వనసమారాధన ఏర్పాటు చేశారు. వందలాది మంది అయ్యప్ప మాలధారులు, సాధారణ భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

### ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభం

**గోకవరం:** డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోకవరంలో మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని గురువారం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరరావు, సుంకర వీరాస్వామి ప్రారంభించారు. ప్రస్తుతం రెండో బ్యాచ్ మగ్గం వర్క్ శిక్షణను ప్రారంభించామని, ఈ బ్యాచ్‌లో సుమారు 50 మంది మహిళలకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణలో పాల్గొన్న మహిళలకు మగ్గం మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి రాధాకృష్ణ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### కామేశ్వరరావు సేవలు మరువలేం

**జగ్గంపేట:** విద్యుత్ కార్మికులు, ఉద్యోగులకు ప్రస్తుతం మెరుగైన జీతాలు అందుతున్నాయంటే దానికి కారణం 50 ఏళ్ల క్రితం ఎస్ఎఎస్ కామేశ్వరరావు చేసుకున్న బలిదానమే కారణమని విద్యుత్ ఉద్యోగుల యూనియన్ డివిజన్ అధ్యక్షుడు నాయుడు అన్నారు. జగ్గంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో గురువారం కామేశ్వరరావు వర్ధంతిని నిర్వహించారు. తొలుత కామేశ్వరరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యుత్ ఉద్యోగుల కోసం కామేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఏడీఏలు, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### శివపార్వతుల కల్యాణోత్సవాలు ప్రారంభం

**తొండంగి:** మండలంలోని గోపాలపట్నంలో ఉమారామలింగేశ్వరస్వామి, పార్వతీ అమ్మవార్ల కల్యాణోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త యడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, దాతల సహకారంతో ఈ నెల 11న స్వామి, అమ్మవార్ల కల్యాణం నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు పెళ్లి రాట వేశారు. తొలుత స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజా సమస్యలపై గరంగరం

- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- వాడీవేడిగా మండల మండల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్

**ప్రత్తిపాడు:** మండలంలో విద్యుత్, ఐసీడీఎస్ శాఖల పనితీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారుల వైఖరి పట్ల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్దండ జగన్నాథపురంలో ఏడాదిన్నర కాలంగా వేసిన విద్యుత్ స్తంభాలు తీగలు లేక, నిరుపయోగంగా ఉన్నాయంటూ ఆ గ్రామ సర్పంచ్ నడిగట్ల త్రిమూర్తులు నిరసన వ్యక్తం చేశారు. ప్రతి మండల సమావేశంలో అధికారుల దృష్టికి సమస్యను తీసుకువచ్చినా పరిష్కారం కాలేదన్నారు. నాడు–నేడు పథకంలో మండలంలో 28 అంగన్‌వాడీ భవనాలకు మరమ్మతులు చేపట్టనున్నట్టు ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీఓ అరుణ చెప్పడంతో ఉత్తరకంచి ఎంపీటీసీ ఉమ్మిడి తాతీలు విరుచుకుపడ్డారు. మరమ్మతులు చేపట్టనున్న భవనాల ఎంపిక సరికాదన్నారు. ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు సర్దిచెప్పడంతో వివాదం సర్దుమనిగింది. అనంతరం వివిధ శాఖల పనితీరుపై ఎంపీపీ సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని జంతువుపై ఫిర్యాదు

**ఏలేశ్వరం:** మండలంలోని యర్రవరం అరటి తోటల్లో గుర్తు తెలియని జంతువు సంచరిస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ పొలాల్లోని అరటి చెట్లను గత మూడు రోజులుగా ధ్వంసం చేస్తోందని, చెట్లపై గోర్లతో పాకిన గుర్తులు ఉన్నాయంటూ గురువారం అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫారెస్టు రేంజర్ దుర్గా సాయి ప్రసాద్, డీఆర్ఓ జాన్సన్ అరటి తోటలను పరిశీలించారు. రైతుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో అటవీ సిబ్బంది మీనాక్షి, మూర్తి, రైతులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా శృంగార వల్లభుని కల్యాణం



తుని శ్రీప్రకాష్‌లో శృంగార వల్లభునికి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

**తుని:** స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలో గురువారం శృంగార వల్లభస్వామి దివ్య కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం నిర్వహించారు. వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువును జరిపించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీప్రకాష్ విద్యాసంస్థల అధినేత నరసింహారావు, రామసీత దంపతులు, సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్ పాల్గొన్నారు.

**ఘనంగా మహాలింగార్చన**

**తుని రూరల్:** మండలంలోని కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమంలో రాజరాజేశ్వర మహాలింగార్చన గురువారం వైభవంగా జరిగింది. ఆరుద్ర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమ పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి, వేద పండితులు, వేద విద్యార్థులు శాస్త్రోక్తంగా మహాలింగార్చన నిర్వహించారు. మహాలింగార్చన ప్రాముఖ్యతను భక్తులకు మహాస్వామి వివరించారు.

### మహిళా చట్టాలపై అవగాహన

**తుని:** స్థానిక బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు గురువారం లైంగిక నేరాలు, మహిళా చట్టాలపై పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న లైంగిక దాడులు, ఆన్‌లైన్‌లో మహిళల పట్ల అసభ్యకర పోస్టులు, సైబర్ క్రైం, మాదక ద్రవ్యాల వినియోగం, లోన్‌యాప్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ గీతా రామకృష్ణ, ఎస్సై రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.